## క్లుప్తంగా

### రేపు ప్రముఖ వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి నుంచి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ హితేష్‌రెడ్డి గుండె జబ్బుల సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అలాగే ఆదివారం ఉదయం 6 గంటల నుంచి ఉచితంగా షుగర్ పరీక్షలు చేయనున్నారు. ప్రముఖ షుగర్ స్పెషలిస్టు డాక్టర్ హర్షవర్ధన్ సలహాలు, సూచనలు ఇవ్వనున్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

### చలివేంద్రాలు మరిన్ని ఏర్పాటు చేయాలి



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ హృషికేశ్వర్‌రెడ్డి

కమలాపురం : జన సంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎస్ఐ హృషికేశ్వర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక క్రాస్ రోడ్డులో మన ఊరు సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవి కాలంలో చలివేంద్రాలు పాదాచారులకు, ప్రయాణీకులకు, వాహన చోదకులకు వరం లాంటివన్నారు. ప్రజల దాహార్తిని తీర్చే చలివేంద్రాలను జన సంచారం అధికంగా ఉన్న చోట్ల మరిన్ని ఏర్పాటు చేయాలని ఆయన దాతలకు సూచించారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన మన ఊరు సేవాసమితి అధ్యక్షుడు శీలం శ్రీనువాసులును ఆయన అభినందించారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఆడపిల్లలను రక్షించాలి, చదివించాలి

కమలాపురం : ఆడపిల్లలను రక్షించాలి, చదివించాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ వై.విజయకుమారి తెలిపారు. శుక్రవారం స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో పీడీ ఆదేశాల మేరకు నిర్వహించిన బేటి బచావ్–బేటి పడావో కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. భవిష్యత్తు అంతా ఆడపిల్లలదేనని ఆమె స్పష్టం చేశారు. ఆడపిల్లలను తక్కువ చేసి చూడరాదని, ఆడపిల్లలను మగ పిల్లలతో సమానం చూడాలన్నారు. అపుడే వారు అన్ని రంగాల్లో రాణిస్తారని ఆమె సూచించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు, భ్రూణ హత్యలు జరుగుతుంటే 1098కు కాల్ చేసి సమాచారం తెలియజేయాలన్నారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్లు అమ్మాయిల చదువులు, వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో మండలంలోని అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

### నీటి వృథాను అరికడదాం



నీటి వృథాను అరికడదాం–భావితరాలకు మేలు చేద్దామని ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంఎస్ బేగ్

పులివెందుల టౌన్ : భవిష్యత్తులో నీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు నీటి వృథాను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఫుడ్ అండ్ సైన్స్ కళాశాల అసోసియేట్ డీన్ ఎంఎస్ బేగ్ తెలిపారు. శుక్రవారం కళాశాలలో ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నీటి ప్రాముఖ్యత, నీటి వృథాను అరికట్టడం అనే అంశాలపై వివరించారు. భావితరాలకు నీటి వనరులు అందించడం పౌరులుగా మన బాధ్యతన్నారు. నీటి సంరక్షణలో స్త్రీల పాత్ర కీలకమన్నారు. స్టూడెంట్స్ యాక్టివిటీ అధికారి రాజేష్, డాక్టర్ నివేదితలు నీటి ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఓటర్లను ప్రలోభ పెడితే చర్యలు తీసుకుంటాం



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ వేణుగోపాల్

కొండాపురం : ప్రతి పౌరుడు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని ఎవరైన ఓటర్లను ప్రలోభపెడితే చర్యలు తీసుకుంటామని సీఐ వేణుగోపాల్ సూచించారు. శుక్రవారం కె.సుగుమంచిపల్లె చెక్‌పోస్ట్ వద్ద ప్రజలకు ఆయన అవగాహన కల్పించి మాట్లాడారు. ఎవరైనా గ్రామాల్లో అల్లర్లు సృష్టించినా, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజాస్వామ్యం పట్ల బాధ్యతగా ప్రతి ఒక్కరు ఎన్నికలకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించండి



పెద్దముడియం : ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి

పెద్దముడియం : రాష్ట్రంలో ప్రతి ఇంటికీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందించారని, సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించాలని జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని బలపనగూడూరు, ఉప్పలూరు గ్రామాలలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 58 నెలల కాలంలో రాష్ట్రంలో 99 శాతం సంక్షేమ పథకాలను అమలు చేసి పేదలకు లబ్ధి చేకూర్చారన్నారు. భూటకపు హామీలతో చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్, బీజేపీ కలిసి వస్తున్నారన్నారు. ఎన్ని హామీలిచ్చినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చవ్వా కృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, విజయ్, సీతారామిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, లక్ష్మి నారాయణరెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మోసం చేసేవారిని నమ్మొద్దు**

జమ్మలమడుగు : రాజకీయ అవసరాలకోసం ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసేవారిని నమ్మవద్దు అని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని చిట్టిమిటిచింతల గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు చెప్పిన హామీలన్నీ అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. టీడీపీ పాలనలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా ఎన్నో మోసాలు చేశాడన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చారన్నారు. ఆ హామీలతో లబ్ధిపొందిఉంటేనే ఓట్లు యేయాలని ప్రజలను ఆయన కోరడం గతంలో ఏ ముఖ్యమంత్రి ఈ విధంగా అడగలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఇప్పటికే స్టీల్‌ప్లాంట్ పనులకు శంఖుస్థాపన, గండికోటలో ఓబెరాయ్ హోటల్స్ నిర్మాణాలకు శంఖుస్థాపన చేశామన్నారు. తిరిగి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వస్తే వీలైనంత త్వరగా పనులు ప్రారంభమై నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఆగస్టీన్ రాజు, తానా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మేలు చేసే వారికే ఓటేయండి



తుమ్మలూరులో ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి

పెండ్లిమర్రి : అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు అమలు చేసి మేలు చేసేవారికే ఓటు వేయాలని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం తుమ్మలూరు గ్రామ పంచాయతీలోని తుమ్మలూరు, తుమ్మలూరు దళితవాడ, గోపరాజుపల్లె గ్రామాల్లో ఆమె ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించి అనంతరం మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అయితే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. త్వరలో జరబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, ఎంపీపీ వరలక్ష్మి, జేసీఎస్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, సర్పంచ్ శ్రీనువాసులు, ఎంపీటీసీ ఈశ్వరయ్య, మాజీ సర్పంచ్ రవీంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సుధాకర్‌రెడ్డి, దర్బార్, విజయానందరెడ్డి, సుబ్బరాయుడు, సుబ్బయ్య, పాల్గొన్నారు.

## జగనన్న పాలనలో ఆంధ్రరాష్ట్రం సుభిక్షం



ప్రజలతో మాట్లాడుతున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

పులివెందుల రూరల్ : రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని, జగన న్న పాలనలో ఆంధ్రరాష్ట్రం సుభిక్షంగా ఉందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నివాసం వద్ద ప్రజలతో పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరు జగనన్న పాలనలో సుభిక్షంగా ఉన్నారని, వైఎస్సార్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్‌కళ్యాణ్, బీజేపీ పార్టీలు ఏకమయ్యాయని వారందరు కలిసి ప్రజలకు ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు నమ్మేపరిస్థితుల్లో లేరన్నారు. పులివెందుల నియోజకవర్గాన్ని అన్ని విధాల జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి చేశారన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడతారన్నారు. జరుగబోయే ఎన్నికల్లో అత్యధిక సీట్లు రావడం తథ్యమన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు జగనన్న వైపే మొగ్గుచూపుతున్నారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన పథకాలే జగనన్నను ముఖ్యమంత్రి చేస్తాయన్నారు. గ్రామాలలో, మున్సిపాలిటీలలో జేసీఎస్ కన్వీనర్లు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసే సమయం ఆసన్నమైందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.

## ఎక్కువ మందికి పనులు కల్పించండి



ఎర్రగుడిపాడులో కూలీలతో మాట్లాడుతున్న ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ భరద్వాజ్

కమలాపురం : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు అభ్యర్థించిన కూలీలందరికి పనులు కల్పించాలని ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ భరద్వాజ్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని ఎర్రగుడిపాడులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించి ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడారు. చేస్తున్న పనులకు వేతనాలు వస్తున్నాయా? అని ఆరా తీశారు. మస్టర్‌లో కూలీల హాజరును మొబైల్ ద్వారా అప్‌లోడ్ చేయడాన్ని పరిశీలించారు. గ్రామాలకు సమీపంలోనే పనులు గుర్తించాలని, మరింత ఎక్కువ మందికి పనులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ పార్థసారథి, జేఈ ఉపేంద్ర, టీఏ సురేష్‌రెడ్డి, కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ చరణ్, ఎఫ్ఏ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

### నూతన కమిటీ ఏర్పాటు

జమ్మలమడుగు : పట్టణంలోని టెంట్‌హౌస్ యజమానులు శుక్రవారం స్థానిక సిరి కల్యాణ మండపంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. టెంట్‌హౌస్ నూతన కమిటీ అధ్యక్షుడిగా ఏటీఎస్ మహమ్మద్‌గౌస్, ఉపాధ్యక్షుడిగా రామమోహన్‌రావు, సెక్రెటరీగా గిద్దటూరు రామాజంనేయులు, జాయింట్ సెక్రెటరీలుగా గోపాల్‌దాస్, చిట్టిబాబు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు మాట్లాడుతూ మారుతున్న కాలనీకి అనుగుణంగా సప్లయర్స్, డేకరేషన్‌లలో మార్పులను చేయించడంతోపాటు, సామాన్య, మధ్యతరగతి వారికి అందుబాటులో ఉండేవిధంగ ధరలను నిర్ణయించుకోవాలన్నారు.

### నేడు ఎన్నికల ప్రచారం

చింతకొమ్మదిన్నె : కడప నగర పరిధిలోని 16వ డివిజన్‌లో శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నట్లు డివిజన్ ఇంచార్జి నాగిరెడ్డి ప్రసాద్‌రెడ్డి తెలిపారు. 16వ డివిజన్‌లోని చంద్రప్రతాప్‌రెడ్డి కాలనీ, మామిళ్ళపల్లి, మామిళ్ళపల్లి దళితవాడలలో ఈ ప్రచారం ఉంటుందన్నారు. కార్యక్రమానికి మండల నాయకులు సర్పంచులు, ఎంపీటీసీలు, పలు డివిజన్ల కార్పొరేటర్లు, ఇన్‌చార్జిలు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మానవ ప్రగతి, జీవనానికి ఆధారం జలం



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్

వేంపల్లె : మానవ ప్రగతికి, జీవనానికి జలమే ఆధారమని వేంపల్లె వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు తెలిపారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన ప్రపంచ జలదినోత్సవ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమస్త జీవకోటికి ప్రాణాధారం జలమని, సమస్త జీవకోటి మనుగడకు జలం ప్రాముఖ్యమని, జలవనరులను సంరక్షించుకుంటూ, వ్యర్థంగా వినియోగించకుండా భావితరాలకు మార్గదర్శకులు కావాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఓబుల్‌రెడ్డి విద్యార్థుల చేత ప్రపంచజల దినోత్సవం ప్రతిజ్ఞను చేయించి నీటి వినియోగం, సంరక్షణ, ఆవశ్యకత యొక్క విలువలను తమ యొక్క గ్రామాల్లో తెలియజేయాలన్నారు.

### మాధవస్వామి కల్యాణం.. కమనీయం



స్వామి వారికి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

పెద్దముడియం : పెద్దపసుపుల గ్రామంలోని మాధవరాయస్వామి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. స్వామి కల్యాణం వీక్షించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలిరాగా ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. భక్తులకు గ్రామ వాసులు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం స్వామి వారికి ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎల్.శ్రీనువాసులరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండుతున్న ఎండలు.. సేదతీరుస్తున్న కుండలు



అమ్మకానికి సిద్ధంగా ఉన్న మట్టికుండలు

పులివెందుల రూరల్ : ఎండలు రోజురోజుకు పెరిగిపోతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 9 గంటలకే ఎండవేడిమి ఎక్కువ కావడంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. ఎండాకాలంలో చల్లటి నీరు తాగాలంటే కుండలో నీరుపోసి ఉంచితే చల్లగా ఉంటాయని, అంతేకాక ఆరోగ్యానికి కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రజల నమ్మకం. అందువల్ల వేసవికాలంలో ప్రతి ఒక్కరు కుండలలో నీటినుంచి వాటిని తాగుతూ ఉంటారు. దీంతో మట్టి కుండలకు భలే గిరాకీ ఏర్పడింది. ప్రజలు ఎండతాపం తీర్చుకునేందుకు చల్లని పానియాలపై దృష్టి సారిస్తుండటంతో పాటు కుండలను ఎక్కువగా కొంటున్నారు. శీతల పానియాలు, కొబ్బరి బోండాలు, మజ్జిగ, కూల్‌డ్రింక్స్‌లకు గిరాకీ పెరిగింది. ఇదే అదునుగా దుకాణాదారులు ఒక్కసారిగా ధరలు పెంచారు. అలాగే దోసకాయలు, కర్భూజాలకు భలే గిరాకీ ఏర్పడింది.

## ఎన్నికల నిబంధనలను తప్పక పాటించాలి

వేముల : సాధారణ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నిబంధనలను అన్ని రాజకీయ పార్టీలు పాటించాలని ఎస్ఐ ధనుంజయుడు తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో రాబోయే సాధారణ ఎన్నికల దృష్ట్యా రాజకీయ పార్టీల వారు ప్రచారం చేయాలన్నా, సభలు, సమావేశాలు నిర్వహించాలన్నా, ఇతర రాజకీయ కార్యక్రమాలు చేయదలచుకుంటే ముందుగా సంబంధిత అధికారుల వద్ద అనుమతి తీసుకోవాలన్నారు. అనుమతులు లేకుండా ప్రచారాలు, ర్యాలీలు నిర్వహిస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడియా గ్రూప్ అడ్మిన్ గ్రూపులలో రాజకీయ పార్టీలను విమర్శించడం, రెచ్చగొట్టే పోస్టులు పోస్టు చేయడం, షేర్ చేయడం నిషేధమన్నారు.

నిబంధనలను ఉల్లంఘించినా సోషల్ మీడియా అడ్మిన్‌లపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నియమావళిని అనుసరించి తమ కార్యకలాపాలు నిర్వహించుకోవాలని సూచించారు.

### నేటి నుంచి గంగజాతర

దువ్వూరు : దువ్వూరు గ్రామంలో కొలువైన గంగమ్మతల్లి జాతరను రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు, మాజీ ఎంపీపీ జెర్రినడిపి ఓబయ్య, ఆలయ ప్రధాన అర్చకులు గిరిధర్ స్వామి తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మూడేళ్లకోసారి గంగజాతర నిర్వహిస్తున్నామన్నారు. ఈ గంగజాతరకు మండలం నుంచే కాకుండా చుట్టుపక్కల మండలాల నుంచి ప్రజలు హాజరవుతారని తెలిపారు. 23న శనివారం ఉదయం సిద్ధిభుక్తి యాగం జరిపి పుట్ట బంగారం తెచ్చి పొంగుపాల యాగం నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహిస్తామని తెలిపారు.

## చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదు



కాలువను పరిశీలిస్తున్న కమిషనర్ రమణారెడ్డి

పులివెందుల టౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్తబుట్టలలో వేసి చెత్తను సేకరించే వాహనాలకు అందజేయాలని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పలు వీధులలో ఆయన పర్యటించారు. స్థానిక ముద్దనూరురోడ్డు, జూబ్లీబస్టాండు, గోపీవిహార్ వీధి ప్రాంతాల్లో ఉన్న పెద్ద కాలువలను పరిశీలించి కాలువలో పేర్కొన్న చెత్తను శుభ్రం చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రజలు చెత్తను కాలువల్లో వేయకుండా చూడాలన్నారు. తడి, పొడి చెత్తలను వేరుచేసి వాహనాలకు అందజేసి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేలా చూడాలన్నారు. తడి, పొడి చెత్తలను ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్, డీఈ సురేంద్ర, ఏఈలు పవన్, ఏకనాథ్‌లు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి కోసం తపన హాస్యాస్పదం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పులివెందుల టౌన్ : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కడప పార్లమెంట్ అభ్యర్థి కోసం ఉమ్మడి పార్టీలు తహతహలాడటం, తపనపడటం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందని నూరుబాషా దూదేకుల సంఘం కార్పొరేషన్ చైర్మన్ రసూల్, వాణిజ్యవిభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగల వీరాంజనేయులు, గండిదేవస్థాన చైర్మన్ కృష్ణతేజ, రాయల్ కాపునాడు జిల్లా కార్యదర్శి పెద్ద వీరయ్యలు అన్నారు. శుక్రవారం పులివెందులలో ఏర్పాటు చేసి న విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జగనన్న పాలనలో అన్ని వర్గాలకు సముచిత స్థానం, అవకాశం, ప్రాధాన్యత లభించిందన్నారు. దేశచరిత్రలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సమానంగా పదవులు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. బీజేపీ, టీడీపీ, జనసేన కూటమితో ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమైనా ఇప్పటి వరకు కడప పార్లమెంట్ అభ్యర్థి ఖరారు చేయలేకపోవడంపై ప్రజలు అవహేళన చేస్తున్నారన్నారు. పార్టీలన్నీ ఏకమైనా అంతిమ విజయం వైఎస్సార్‌సీపీదే అన్నారు. కూటమి పార్టీల నేతలు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని విమర్శించే స్థాయి కానీ, అర్హత కానీ లేదన్నారు.

### రేపు మహాజన సభ సమావేశం

ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సహకార గృహ నిర్మాణ సంఘం లిమిటెడ్ మహాజన సభ సమావేశాన్ని ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శి ఎస్.ఈశ్వర్‌రెడ్డి, వై.సాల్మన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎన్జీఓ హోంలో నిర్వహించే ఈ సమావేశానికి సభ్యులందరూ తప్పక హాజరు కావాలని కోరారు.

## సమస్యాత్మక గ్రామాలలో పోలీసు కవాతు



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు, కేంద్ర బలగాలు

ఎర్రగుంట్ల : సార్వత్రిక ఎన్నికల సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని వై.కోడూరు, తుమ్మలపల్లి, పెద్దనపాడు, వలసపల్లి, చిలంకూరు, నిడుజివ్వి గ్రామాలలో కేంద్ర బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించినట్లు సీఐ ఈశ్వరయ్య తెలిపారు. ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. జమ్మలమడుగు డీఎస్పీ యశ్వంత్ సూచనల మేరకు బలగాలతో గ్రామాలలోని అన్ని వీధులలో కవాతు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు భాస్కర్‌రెడ్డి, చిరంజీవి, ఏఎస్ఐలు, హోంగార్డు, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

## బాలికల చదువు భవితకు వెలుగు



మాట్లాడుతున్న సూపర్‌వైజర్

చెన్నూరు : బాలికల చదువు భవితకు వెలుగుగా గుర్తించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు నాగరత్నమ్మ, గుర్రమ్మలు తెలిపారు. శుక్రవారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా చింతకొమ్మదిన్నె ఐసీడీఎస్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రాజెక్టు పరిధిలోని చెన్నూరు అంగన్‌వాడీ సెంటర్‌లో వారు అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఆడపిల్లల చదువు అవనికి వెలుగని, కుటుంబంలో ఆడబిడ్డ చదివితే ఆ కుటుంబానికి ఎంతో ఆసరాతోపాటు కుటుంబం కూడా ఆనందంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం ఆడపిల్లలకు విద్యా, రక్షణ కొరకు అనేక కార్యచరణలను చేపట్టడమే కాకుండా ఆడబిడ్డల భవితకు బంగారు బాట వేసిందన్నారు. కార్యక్రమంలో బాలల సంరక్షణ విభాగం లీగల్ అధికారి పిఆర్ సునీత రాజు, ఓఆర్‌డబ్ల్యూ ప్రసన్నలక్ష్మి, ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చీనీ తోటల పరిశీలన



చీనీ తోటలను పరిశీలిస్తున్న ఉద్యాన అధికారులు

చెన్నూరు : మండలంలోని బయనపల్లె(కొండపేట)గ్రామ పంచాయతీలోని చీని తోటలను వ్యవసాయ అధికారి, కేవీకే శాస్త్రవేత్త మానస, జ్యోతిర్మయి, మండల వ్యవసాయ అధికారి శ్రీదేవిలు పరిశీలించి బంక తెగులు, వేరు కుళ్ళు తెగులు, మంగునల్లి, సూక్ష్మధాతు లోపాలను గమనించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ రైతులు చీని తోటల్లో నీటి యజామన్య పద్ధతులు సరిగా చేసుకోవాలన్నారు. చెట్టు చుట్టూ 1.5 అడుగుల దూరంలో పిల్ల పాది కట్టి, నీరు చెట్టు మొదలుకు తగలకుండా చూడాలన్నారు. అలాగే చెట్టు పాదుల్లో నీరు నిలువలేకుండా చేయాలన్నారు. లేనిచో బంక కారడం, వేరు కుళ్ళు తెగుల్ల సమస్యలు ఎక్కువగా వస్తాయన్నారు. బంక కారు తెగులు నివారణకు బంక కారి కుళ్ళిన బెరడును పూర్తిగా గోకి దానిని పొలానికి దూరంగా పడేయాలన్నారు. అలాగే బోర్డో పేస్టు లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ పేస్టు లేదా మాంకోజెబ్ పేస్టు పూయాలన్నారు. కొమ్మలపై వచ్చే బంక తెగులు నివారణకు కార్బెండిజం 1గ్రా/లి. నీటికి కలిపి పిచికారీ చేయాలని మాంకోజెబ్ 3గ్రా/లీ. నీటికి కలిపి చెట్టు పాదులో పోయాలన్నారు.వేరు కుళ్ళు తొలి లక్షణాలు సాధారణంగా ఎండాకాలంలో కనిపిస్తాయని ఈ తెగులు ఆశించిన చెట్ల వేర్లు కుళ్లి, పోషకాలు అలాగే నీరు చెట్టుకు అందకుండా పోయి చెట్లు ఎండిపోతాయన్నార. వేర్లు పరిక్షిస్తే కుళ్లిన వాసన గమనించవచ్చన్నారు. తెగులు సోకిన చెట్లు విపరీతంగా పూత వచ్చి కాయలు ముదిరిపోయే లోగా చెట్లు వాడి ఎండిపోతాయని దీని నివారణకు రంగాపూర్ నిమ్మ మీద అంటుకట్టిన మొక్కలను నాటుకోవాలన్నారు. తెగులు సోకిన చెట్టుకు నీరు పెట్టిన మరుసటిరోజే 1% బోర్డో మిశ్రమం లేదా 0.2% కార్బెండిజమ్ (2 గ్రా/లీ నీటికి) ద్రావణం 20 లీటర్లు పాదులో పోయాలని తెగులు సోకిన చెట్లకు నీరు పెట్టిన మరుసటి రోజే మంకోజెబ్ 2గ్రా. లీటరు నీటికి కలిపి 25 లీటర్ల మందు ద్రావణం పాదుల్లో పోయాలన్నారు. 25 రోజుల తరువాత ట్రైకోడెర్మా రెస్పి 100గ్రా, సూడోమోనాస్ ఫ్లోరిసెన్స్ 100గ్రా, 2 కిలోల వేపపిండి, 25 కిలోల పశువుల ఎరువుతో కలిపి పాదుల్లో జూన్–జులై, డిసెంబరు–జనవరి నెలల్లో వేయాలని తెగులు సోకిన చెట్ల పాదుల్లో ఏదో ఒక వ్యవసాయ వ్యర్థ పదార్థాలు (వరిపొట్టు, వేరుశనగ పొట్టు, ఎండి రాలిన ఆకులు, మినుము/పెసర పొట్టు, రంపపు పొట్టు) భూకవచంలా 2–3 అంగుళముల మందంగా వేయాలని తెలిపారు. వర్షాలు మొదలైన తరువాత (ఆగస్టు, సెప్టెంబరు) పచ్చి ఆకు ఎరువులు అనగా వేపాకు, జనుము, పిల్లిపెసర, గంజాకు, నల్లేరు, తంగేడు, పాదిలోని మట్టితీసి, ఆకులను పరచి, వాటిపై సింగిల్ సూపర్ పాస్ఫేట్ చెట్టుకి ఒక కిలో చొప్పున పచ్చి ఆకుపై చల్లి, తీసిన మట్టిని మరలా కప్పాలన్నారు. ట్రైకోడెర్మా కల్చరు మిశ్రమ (1 కిలో కల్చరు 90 కిలోల బాగా చివికిన పశువుల ఎరువు, 10 కిలోల వేపపిండి) 4–5 రోజులు మగ్గబెట్టి చెట్టుకు 10 కిలోల చొప్పున పాదిలో వేసి కలియబెట్టాలి. మరలా 6 నెలల తరువాత ఇదే విధంగా చేయాలి. ఆరోగ్యంగా ఉన్న చెట్లకు ఈ మిశ్రమాన్ని ప్రతీ సంవత్సరం 5 కిలోల చొప్పున వేస్తే తెగులు రాకుండా ఉంటుంది. పచ్చిరొట్టి వలన భూమిలోని సూక్ష్మజీవులు ముఖ్యంగా ట్రైకోడెర్మా సంఖ్య పెరిగి తెగులు అరికట్టబడుతుందన్నారు. మంగు నల్లి నివారణకు లీటరు నీటికి 3 మీ.లి. వేప నూనె మరియు స్టికర్ (జిగురు) తోపాటు 3 గ్రా. నీటిలో కరిగే గంధకం లేక 1 మి.లీ. ప్రోపార్గైట్ లేదా ఇథియాన్ ః 1 మి.లీ. లేదా ఫెన్పాక్విన్ ః 1 2.5 స్పైరోమెసిఫిన్ ః 0.8 మి.లీ. గోళీకాయ దశలో ఒకసారి 20 రోజుల తరువాత రెండవ సారి పిచికారి చేయాలి. సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని 5 గ్రా/లి. నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని తెలిపారు.